క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో పీఈటీ మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సత్తిబాబు

సామర్లకోట: స్థానిక వేట్లపాలెం కెనాల్ రోడ్డులో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పీఈటీ మృతి చెందారు. స్థానిక భాస్కర్‌నగర్‌లో నివాసం ఉంటున్న నగరం సత్తిబాబు(42) కాకినాడలోని ఒక ప్రైవేటు పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్నాడు. విధులు ముగించుకొని ఇంటికి వచ్చిన సత్తిబాబు, పీబీ దేవంలోని అత్తవారింటికి బయలు దేరాడు. ఈ క్రమంలో వేట్లపాలెం దాటిన తరువాత మోటారుసైకిల్ అదుపు తప్పడంతో వేట్లపాలెం-జి. మేడపాడు మధ్యలో రోడ్డుపై పడిపోవడంతో తలకు బలమైన గాయమై అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ట్రాఫిక్ ఎస్సై అడపా గరగారావు తన సిబ్బందితో సంఘటన ప్రదేశానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కేసు నమోదు చేసి సామర్లకోట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

టమాటాను పొలంలోనే కొంటాం

సాక్షి ఇంపాక్ట్

పిఠాపురం: టమాటా పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నట్టు జిల్లా ఉద్యానవన అధికారి మల్లికార్జున్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ జిల్లో పంట పొలాల వద్దనే టమాటాలను రూ.8లకు కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ఎవరైనా రైతులు టమాటా పండించి ధర రాకపోతే దగ్గరలో ఉన్న రైతు బజారుకి తీసుకు వచ్చి ఎస్టేట్ అధికారిని సంప్రదించాలని ఆయన కోరారు. వారికి నేరుగా రైతు బజారులో అమ్ముకునే సౌకర్యం కూడా కల్పించబడుతుందన్నారు.

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ

మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్థక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమీనాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594

అల్పాహారం.. అందక నీరసం

- 'పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- ఉదయం నుంచి సాయంత్రం వరకూ రివిజన్
- స్నాక్స్‌లేక నీరసించిపోతున్న విద్యార్థులు
- పైసా విదల్చని కూటమి ప్రభుత్వం



కాండ్రకోట హైస్కూల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణ

పెద్దాపురం: ప్రతి విద్యార్థికి చదువు ముఖ్యం. దానితోపాటు ఆరోగ్యం కూడా అవసరం. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. కానీ వారికి అల్పాహారం అందించకపోవడంతో అంతా నీరసించిపోతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని ఉదయం 8 గంటల నుంచి కొన్ని తరగతులను ప్రారంభించి సాయంత్రం 6 గంటల వరకు తరగతి గదిలో ఉండి చదువుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం వారికి కనీసం స్నాక్స్ కూడా ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అల్పాహార ఏర్పాట్లు కోసం ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో ప్రత్యేక తరగతులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పెద్దాపురం నియోజవర్గంలో 26 ఉన్నత పాఠశాలల్లో ఈ ఏడాది 2057 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమతున్నారు. వచ్చే నెల 17వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. ఉపాధ్యాయులు సైతం ఆదే స్థాయిలో ఉదయం, సాయంత్రం వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నా విద్యార్థుల ఇబ్బందులపై దృష్టి సారించడం లేదు.

దాతల కోసం ఎదురుచూపు

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సమయంలో పౌష్టికాహారాన్ని అందించేందుకు ఆయా గ్రామాల్లోని దాతలు, స్వచ్ఛంద సంస్థలను ఆశ్రయిస్తున్నారు. గతంలో దాతలు ముందుకు రావడానికి చాలా వరకు ఉపాధ్యాయులే వారి సొంత డబ్బులతో విద్యార్థులకు అల్పాహారాన్ని అందించేవారు. ఇది చూసి చాలా మంది గ్రామస్తులు ముందకొచ్చి విద్యార్థులకు అవసరమైన స్నాక్స్‌ని అందించిన సంఘటనలు ఉన్నాయి. ఒక్కో పాఠశాలకు రోజుకు రూ.500 నుంచి రూ.1500 వరకు ఖర్చు అవుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. లేదంటే కనీసం రోజుకు ఒకరైనా దాతలు ముందకొచ్చి పరీక్షల అయ్యే వరకు సాయం అందించాలని కోరుతున్నారు. విద్యార్థులకు పులిహోర, ఉప్మా, ఉడకపెట్టిన శనగలు, అరటిపళ్లు, వేరుశెనగ ఉండలు, సమోసాలు, బిస్కెట్లు తదితర తినుబండారాలను అల్పాహారం అందించవచ్చు. ఇటువంటి పోషకాహారం ద్వారా విద్యార్థులకు శక్తి పెరిగి చదువుపై దృష్టి సారించే అవకాశం ఉంది.

నియోజకవర్గంలో విద్యార్థులిలా..

మండలం	ఉన్నత పాఠశాలలు	పది విద్యార్థుల సంఖ్య
పెద్దాపురం అర్బన్	6	430
పెద్దాపురం రూరల్	9	587
సామర్లకోట అర్బన్	7	427
సామర్లకోట రూరల్	9	613
మొత్తం	31	2057

నీరసం వచ్చేస్తోంది..



పరీక్షలు దగ్గరపడుతున్న కొద్ది ఎక్కువ సమయం పాఠశాలలోనే గడుపుతున్నాం. ఉదయం 7.30 పాఠశాలకు వచ్చి సాయంత్రం 6.30 వరకూ తరగతి గదిలోనే చదువుతున్నాం. అల్పాహారం, స్నాక్స్ వంటివి లేకపోవడంతో చాలా ఇబ్బంది పడుతున్నాం. అల్పాహారం అందిస్తే బాగుటుంది. లేదంటే నీరసం వచ్చేస్తోంది.

– పైపూరి నిర్మల మేరీ, పదో తరగతి విద్యార్థిని, కాండ్రకోట, పెద్దాపురం మండలం

దాతలు చేయూతనిస్తే..



ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకు రావాలి. ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రాకపోవడంతో దాతలు స్పందించి చేయూతనివ్వాలి. తద్వార విద్యార్థులు శక్తితో విద్యపై మరింత ఆసక్తి కనపరుస్తారు. ఇప్పటికే కొన్ని చోట్ల ఉపాధ్యాయులు ముందుకు వచ్చి అల్పాహారం, స్నాక్స్ అందిస్తున్నారు. వారికి చేదోడుగా యువత, దాతలు చేయూతనందిస్తే మంచిది.

– శ్రీవల్లి, హెచ్ఎం, చంద్రమాంపల్లి, పెద్దాపురం మండలం

శృంగార వల్లభుడి ఆలయానికి పోటెత్తిన భక్తులు

- మాఘమాసం ఆఖరి శనివారం ఒక్కరోజే రూ. 4.56 లక్షల ఆదాయం



భక్తుల నుంచి పూజలందుకుంటున్న స్వామివారు

పెద్దాపురం: తొలి తిరుపతి స్వయంభూ శృంగార వల్లభుడి ఆలయానికి మాఘమాసం శనివారం ఆఖరి వారం పురష్కరించుకుని భక్తులు పోటెత్తారు. ఆలయ ఈఓ వడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందుల తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు స్వామి వారిని పూలమాలికలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని వివిధ సేవల టిక్కెట్లు, అన్నదానం, కేశ ఖండన ద్వారా స్వామి వారికి రూ.4,56,997 ఆదాయం సమకూరినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 10 వేల మంది భక్తులకు ప్రసాద వితరణ అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఈఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, నారాయణాచార్యులు, గ్రామ సర్పంచ్ మొయిళ్ల కష్ణమూర్తి, మొయిళ్ల రాయన్న, ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కూటమి కుమ్ములాట

పిఠాపురం: ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది పిఠాపురంలో కూటమి నేతల తీరు. ప్రతి విషయంలోనూ నేనంటే నేను అన్నట్టుగా ఉన్న టీడీపీ జనసేన పార్టీల నేతలు కుమ్ములాడుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎవరికి వారే విడివిడిగా ప్రచారాలు నిర్వహించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. కూటమి బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు ఓట్లు వేయాలంటూ ఒక పక్క టీడీపీ నేత ఎస్వీఎస్ఎన్ వర్మ ప్రచారం చేస్తుంటే. మరో పక్క జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాస్ విడిగా జనసేన నేతలతో కలిసి ప్రచారం చేస్తున్నారు. కూటమి బలపరిచిన అభ్యర్థికి రాష్ట్రంలో కూటమి నేతలు కలిసి ప్రచారం చేస్తుంటే ఒక్క ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం పరిస్థితి భిన్నంగా ఉండడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఐదు పోలింగ్ బూత్‌లు

సామర్లకోట: ఎమ్మెల్సీ ఎన్నికలకు మండలానికి సంబంధించి ఐదు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరడ్డి తెలిపారు. స్థానిక అయోధ్య రామపురంలోని బచ్చుఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో మూడు, మున్సిపల్ కార్యాల యం ఎదురుగా ఉన్న యార్లగడ్డ అక్కిరాజు మున్సిపల్ హైస్కూల్‌లో రెండు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 27 పోలింగ్ జరుగుతుంది. మండల పరిధిలో 4,290 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని చెప్పారు. పట్టణ, మండల పరిధిలోని ఓటర్లు మున్సిపాలిటీలో ఉన్న పోలింగ్ కేంద్రాల్లోనే ఓట్లను వినియోగించుకోవాల్సి ఉంటుందని తహసీల్దార్ చెప్పారు.

ప్రైవేటు కళాశాలలకు సెలవు ప్రకటించాలి

ప్రైవేటు విద్యా సంస్థలలో అనేక మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆయా విద్యా సంస్థలకు ఈనెల 27వ తేదీన సెలవు ప్రకటించాలన్నారు. సామర్లకోట పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న అనేక మంది ఓటర్లు సూరంపాలెం లోని కార్పొరేట్ కళాశాలలో పని చేస్తున్నారని, వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం ఉండేలా ఎమ్మెల్సీ పోలింగ్ తేదీన సెలవు ప్రకటించాలని కోరుతున్నారు.

భీమేశ్వర స్వామి కల్యాణ ఉత్సవాలు ప్రారంభం

- భీమేశ్వరుడు పెళ్లి కొడుకాయెనె..
- బాలాత్రిపుర సుందరిదేవి పెళ్లి కుమార్తె
- పంచారామ క్షేత్రంలో మొదలు పెట్టిన పనులు



బాలాత్రిపుర సుందరిదేవి, కుమారా రామభీమేశ్వరస్వామిలకు పెళ్లి కుమార్తె, కుమారుడిగా అలంకరణ

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రంలో వెలచిన కుమారా రామభీమేశ్వరస్వామి కల్యాణ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మాఘమాసంలో అమావాస్యకు ముందు వచ్చే ఏకాదశి పర్వ దినంలో స్వామి, అమ్మవార్ల కల్యాణం జరగనుంది. దీనిలో భాగంగా శనివారం ఉదయం ముత్తైదువులు పసుపుకొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో రామభీమేశ్వర స్వామి పెళ్లి కొడుకుగాను, ఆలయ దేవేరి బాలాత్రిపుర సుందరి దేవి పెళ్లి కుమార్తెగాను భక్తులకు కనువిందు చేశారు. అర్చకుల దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి అమ్మవార్ల ఉత్సవమూర్తుల విగ్రహాలకు స్నానాలు చేయించి బ్యాండ్ మేళాల మధ్య వేద మంత్రాలతో స్వామి, అమ్మవార్లను పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. చెరుకూరి రాంబాబు దంపతులు పీటలపై కూర్చుని స్వామి, అమ్మవార్లను పెళ్లికుమార్డు, పెళ్లి కుమార్తెలుగా అలంకరణ లు చేసి ప్రత్యేక వేదికపై ఉంచారు. ఆ సన్నివేశాలను భక్తులు తిలకించారు. ఈఓ బళ్ల నీలకంఠం, ఉత్సవ కమిటీ చైర్మన్ కంటే బాబు దంపతులు పట్టు వస్త్రాలు, అలకరణ వస్తువులను అందజేశారు. శ్రీచక్ర పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, అభిషేక పండితులు అల్లాకి రాజ్ గోపాల్ శర్మలు పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సన్నిధిరాజు వెంకన్న, శ్రీకాకుళపు సత్యనారాయణమూర్తి, వినయ్ పాల్గొన్నారు. ఈనెల 24వ తేదీ రాత్రి స్వామి వారి కల్యాణం, 26న మహాశివ రాత్రి ఉత్సవం, 27న రథోత్సం కార్యక్రమం ఉంటుంది. మార్చి ఒకటిన స్వామివారి అమ్మవార్ల శ్రీపుష్పయోగోత్సవంలో కల్యాణ ఉత్సవాలు ముగుస్తాయి.



సామర్లకోట పంచారామ క్షేత్రంలో పసుపు కొడుతున్న మహిళలు

ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణ



వీకే రాయపురంలో తడి, పొడిచెత్త సేకరిస్తున్న కార్మికులు

సామర్లకోట: స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లోను తడి చెత్త, పొడి చెత్త సేకరణను శనివారం నుంచి ప్రారంభించారు. ఈ మేరకు ఇంటింటా రెండు డస్టు బిన్లు ఇప్పటికే అందజేయడంతో చెత్త సేకరణ కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. ఇప్పటికే తడిచెత్త పొడిచెత్తపై గ్రామ ప్రజలకు అవగాహన పెంచినట్టు ఈఓపీఆర్డీ భైరవమూర్తి తెలిపారు. శనివారం మండల పరిధిలో వీకే రాయపురం గ్రామంలో తడిచెత్త, పొడిచెత్త సేకరణను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జీవీ శేఖర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

చెత్త సేకరణకు ప్రత్యేక కార్యక్రమం

పిఠాపురం: అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోను చెత్త సేకరణకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పిఠాపురం మండల ఈఓపీఆర్డీ జేవీఎస్ రామకృష్ణ తెలిపారు. ఆయన శనివారం పిఠాపురం మండలంలో 24 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక చెత్త సేకరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పర్యవేక్షణలో క్లాప్ మిత్ర ద్వారా ప్రతి ఇంటి దగ్గర నుంచి తడి చెత్త, పొడి చెత్త సేకరిస్తున్నామన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను నియోగంలోకి తీసుకువచ్చి రెండు రోజుల పాటు స్పెషల్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. అందులో భాగంగా పిఠాపురం మండలంలో 24 గ్రామ పంచాయతీలలో ఉదయం 6 గంటల నుంచి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పి.తిమ్మాపురంలో చెత్త సేకరణపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

తాగునీటి వృథా.. ఆగేదెలా..



లీకైన నీటితో చెరువుగా మారిన కోళ్ల టీకాల కేంద్ర ప్రదేశం

చెరువుగా కోళ్ల టీకాల కేంద్రం

సామర్లకోట: స్థానిక సాంబమూర్తి రిజర్వాయర్ నుంచి పెద్దాపురంలోని వాటర్ ట్యాంకులు నింపడానికి ఏర్పాటు చేసిన పైపులైన్‌కు చెందిన ఎయిర్ వాల్వ్ గత వారం రోజులుగా లీకవుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. కాకినాడ రోడ్డులోని సాంబమూర్తి రిజర్వాయర్ నుంచి ఐదు తూములు, బ్రౌన్‌పేట, ఇండస్ట్రియల్ ఏరియా, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నుంచి తాగునీరు పెద్దాపురంలోని వాటర్ ట్యాంకులు నింపడానికి పైపులైన్ ఏర్పాటు చేశారు. అయితే ఈ పైపులైన్ స్థానిక వీబీఆర్ఐ(కోళ్ల టీకాల కేంద్రం) వద్ద ఎయిర్‌వాల్ లీకవుతుంది. ఉదయం సమయంలో నీరు పంపింగ్ జరిగే సమయంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో పెద్ద దారగా నీరు రావడంతో డ్రైవర్లు ఆ నీటితో లారీలను, టిప్పర్లను శుభ్రం చేసుకుంటున్నారు. దాంతో ఆ ప్రాంతం ఎర్రనీటి చెరువుగా మారిపోతుంది. ఇప్పటికైనా పెద్దాపురం మున్సిపల్ అధికారులు స్పందించి ఎయిర్‌వాల్ లీకులను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఫిర్యాదు చేస్తే రశీదు తప్పనిసరి

కాకినాడ క్రైం: పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిన ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా రశీదు ఇవ్వాలని ఎస్పీ బిందుమాధవ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు సూచించారు. శనివారం కాకినాడలోని ఎస్పీ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. మహిళల భద్రత కోసం నిర్దేశించిన హెల్ప్ లైన్ నంబర్లను బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించాలని సూచించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు త్వరితగతిన చేపట్టాలని ఇందుకు సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కాకినాడ, పెద్దాపురం సబ్ డివిజన్ల పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలను త్వరితగతిన ఛేదించాలని సూచించారు. పోలీస్ అధికారులు గ్రామ సందర్శనలు చేపట్టాలన్నారు.

ప్రతి పోలీస్‌స్టేషన్‌కు ఓ డ్రోన్‌ను కేటాయిస్తామని తెలిపారు. మహిళా హాస్టళ్ల చుట్టుపక్కల ప్రదేశాలలో సీసీ కెమేరాల ఏర్పాటును పర్యవేక్షించాలని అన్నారు. బహిరంగ మద్యం, కళాశాలు, పాఠశాల సమీపాలలో డ్రోన్ల నిఘాను కొనసాగించాలన్నారు. సమావేశంలో ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షలు, మహాశివరాత్రి, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బందోబస్తును ముమ్మరం చేయాలన్నారు. అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కరరావు, ట్రైనీ ఏసీపీ సుస్మిత, కాకినాడ ఎస్‌డీపీవో మనీష్ దేవరాజ్ పాటిల్, పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ బిందుమాధవ్

పన్నుల వసూలే అధికారుల లక్ష్యం



నగరపాలక సంస్థ అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ భావన

బోట్‌క్లబ్: పన్నుల వసూలే లక్ష్యంగా అధికారులందరూ పనిచేయాలని నగరపాలకసంస్థ కమిషనర్ భావన నగరపాలక అధికారులు సూచించారు. మొండిబకాయిల వసూల కోసం డివిజన్లలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, సచివాలయాల సిబ్బందితో శనివారం సమావేశమయ్యారు. పన్నుల వసూలు విషయంలో ఏ మాత్రం అశ్రద్ధ వహించవద్దని సూచించారు. ముఖ్యంగా పన్నుల చెల్లింపు విషయంలో ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రతి వార్డుకు నోడల్ ఆఫీసర్, అడ్మిన్, సెక్రటరీలను ఏర్పాటు చేసి పన్నుల వసూలు బాధ్యత అప్పగించాలన్నారు. ఆయా డివిజన్లలో మొండిబకాయిదారుల నుంచి పన్నులను వసూలు చేయడంలో వీరందరూ ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. వార్డులోని పన్నులను నోడల్ ఆఫీసర్, సర్కిల్ పరిధిలోని పన్నులు ఆయా సర్కిల్ ఆఫీసర్లు వసూలు చేయించాలన్నారు. పన్నులపై ఏప్రిల్ నుంచి వడ్డీ పెరిగే అవకాశం ఉందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అలాగే మార్కెట్ రేటు పెరిగిన నేపథ్యంలో పన్నులు రివైజ్ చేసే అవకాశం ఉందని, ఆ విషయాన్ని కూడా వివరించి పన్ను బకాయిలను త్వరితగతిన చెల్లించేలా అవగాహన కల్పించాలన్నారు. నీటి పన్నులు చెల్లించని మొండిబకాయిదారుల ఇళ్ల వద్ద కుళాయిలను కనెక్షను తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, నగరపాలక కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

గుండె కవాటాల్లో కాల్షియం పేరుకుపోతే ప్రమాదం

బోట్‌క్లబ్: మన వయస్సు పెరగడం వల్ల గుండె కవాటాల్లో కాల్షియం పేరుకుపోవడం వల్ల గుండె సంబంధింత వ్యాధులు వస్తాయని ప్రముఖ గుండె వైద్య నిపుణులు ఆదినారాయణ అన్నారు. గుండె కవాట వ్యాధి అవగాహన దినోత్సవం సందర్భంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక టీమ్ ఆసుపత్రిలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాయామంతో ఛాతిలో నొప్పి, శ్వాస ఆడకపోవడం, ఆలసట, పనిచేస్తున్నప్పుడు తలతిరుగుతున్నట్టు, మూర్ఛపోతున్నట్టు అనిపించడం వంటి లక్షణాలు గుండె కవాట వ్యాధుల్లో సాధారణంగా కనిపించే లక్షణాలు అన్నారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ నోటి ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహిస్తే మన గుండె ఆరోగ్యం పదిలంగా ఉంచుకోవచ్చునన్నారు.